
# కోకిల పాట

వి హరికృష్ణ



'లేవండీ! వెళదాం...' పావు గంట నుంచి కుసుమ పోరు తోంది. నేనే తొణకడం లేదు.

నాతో అలాకాదని అల్టిమేటం ఇచ్చింది. 'మీరు రాకున్నా ఫర్వా లేదు. నేవెళ్తున్నా ...' దానికి నా నుంచి నో రెస్పాన్స్.

నాకోసం ఇక ఆగే ప్రసక్తే లేనట్టు లేచి నిలుచుంది. 'మీరు చూస్తూనే కూర్చోండి! ఇంకా తనివి తీరకుంటే సెకండ్ షో కూడా చూసి తీరిగ్గా రండి ...' అంటూ.

అంత జనాభాలో ఆమెనేమని బ్రతిమాల్తాను?

ఆసరికే మా గుసగుసలకు పక్క సీట్లో వాళ్ళు తలలుతిప్పి చోద్యంగా చూడ్డం నా దృష్టిని దాటిపో లేదు.

'అబ్బబ్బ! నీతో వస్తే ఇదే గోల ...' విసుక్కుంటూ సీట్లోంచి లేచాను.

'ఇలా పచ్చిగా వుంటుందని తెలిసే నన్ను తీసుకొచ్చారా? మీకెటూ సిగ్గులేదు. నేను ఆడదా

# మిడ్ నైట్ ఛానెల్

న్నుండీ!' థియేటర్ బయటికొచ్చాక నన్ను నిల దీసింది కుసుమ.

'థియేటర్‌లో నీలా ఎంత మంది ఆడవాళ్ళు లేరు? వాళ్ళంతా నీలాగే మడికట్టుకుంటే ఇంక సిని మాలు ఆడినట్టే ...'

'అది సరే! నా పక్క సీటు అమ్మాయికేసి పదే పదే తల తిప్పడమేమిటి? నాకిలాంటి వేషాలు నచ్చవు ...' తన పాయింట్ కొట్టిపారేశానని ఇంకో రూట్‌లో దాడెత్తింది.

'మెడ పట్టినట్లుంటే అలా తలతిప్పుతూ ఉండిపోయాను. ఊరికే అపార్థం చేసుకోకు నన్ను ...' లోలోపల మండుతున్నా శాంతంగా జవాబిచ్చాను. ఇంటికి పోగానే ఆ 'ప్రోగ్రాం'కు బ్రేక్ పడకూడదని.

'సిల్క్, డిస్కోలే అనుకుంటే వాళ్ళకన్నా అధ్వాన్నంగా తయారయ్యారీ హీరోయిన్స్. మరీ అలా జానాబెత్తెడు బట్టలతో ఒళ్ళంతా విరుస్తూ అసభ్య గంతులతో హీరో మీదమీద పడ్డానికి మనసెలా ఒప్పుతోందో? ఆ ఛండాలమే భరించలేకుంటే ఏం బాక్సాఫీస్ హిట్ పాలసీయో - ప్రతి సినిమాకీ రేప్ సీనొకటి. పిల్లా పాపలతో కలిసి సినిమాలు చూసే రోజులు పోయాయి ...' రిక్షాలో ఇల్లు చేరినంత సేపూ ఇదే సణుగుడు.

భోజనాలయ్యాక పడక గదిలోనూ సుత్తి కొనసాగింది. 'ఈ పడకింటికే పరిమితమైన శృంగారాన్ని అందరిమధ్య ఎలా నటిస్తారో? మగవాళ్ళకేం, ఎక్కడైనా చెలామణే! ఎంత సంపాదన యావుంటే మాత్రం అలా సిగ్గు, ఆడతనం వదిలెయ్యాల్నా? తగుదునమ్మా అని ఈ ఆడజనం ఒకటి. వాళ్ళ బరితెగింపు చిందులు చూడను. థియేటర్లో ఎక్కువగా ఉన్న ఈ ఆడవాళ్ళు ఇళ్ళల్లో భర్తలతో వేగేది చాలక ఇలా మానసిక వ్యభిచారానికి పాల్పడ్డం ... ఛ! వీళ్ళ మానసిక దౌర్బల్యమేగా సినీ పరిశ్రమకు పెట్టుబడి ...'

'ఆడవాళ్ళలో సినిమాలు, అమ్మలక్కల బూతు కబుర్లకు పరవశం చెందేది ఓ రకం. నీలా పడకింటికే పరిమితం ఇంకో రకమనీ నాకిప్పుడు బాగా అర్థమవుతోంది ...' కామెంట్ చేస్తూ కాకలో ఉన్న నేను తన చెంపలు ముద్దాడుతూ ఒంటిపై ఎక్కడెక్కడో తడమసాగాను.


నా వీణ తీగెలు మీటే నైపుణ్యానికి తీయగా మూలిగింది కుసుమ. తన లెక్చర్ గాలికొదిలేసింది. ఆ ఒంటిపై ఇష్టారాజ్యం హక్కులు నేను తీసుకున్నాను, తను అన్ని యాంగిల్స్‌లో పూర్తిగా సహకరిస్తుండగా.


ooo

ఫైల్ సంతకానికని ఛాంబర్లో కెళ్తే 'కూర్చోండి!' అంటూ ఇంటర్‌కాంలో 'కాసేపు ఎవర్నీ లోనికి రానివ్వద్దు రోజా!' అని పి.ఏకి చెప్పి తన యాంగ్జైటీని బయటపెట్టాడు మా ఆఫీసర్.

'నిన్న మీ మిసెస్‌తో రంభాహాల్ థియేటర్ కొచ్చి ఇంటర్వెల్ కూడా కాక ముందే వెళ్ళిపోయారు. మీకు నాల్గైదు సీట్ల వెనకున్నాం నేను, మా ఆవిడ. మనమూ వెళ్దామని మా ఆవిడను కదిపాను, మీరు వెళ్ళడం గమనించి. మీ సబార్డినేట్ వెళ్ళాడని మనమూ వెళ్ళాలని రూలెక్కడుంది? అంటూ ఇంకా ఏదేదో వాగిన ఆమె గోల అటుంచితే సినిమా మధ్యలో మీరెళ్ళడానికి కారణమెవరు? మీపై నాకున్న సదభిప్రాయం కొద్దీ ఇలా చొరవ తీసుకుంటున్నాను. ప్లీజ్, డోంట్ థింక్ అదర్‌వైజ్ ...!' చిన్నగా నవ్వేశాను.

ఆఫీస్‌లో మిగతా స్టాఫ్‌తో కన్నా నాతోనే ఆయనకు కలుపుగోలు. నా మిత భాషిత్వం (ఆఫీస్ వరకే నండోయ్!), డ్యూటీ సెన్సే అందుకు కారణం





## ప్రదర్శనలూ ఫ్లాప్

**ఈ మధ్య బాలీవుడ్‌లో బిగ్ బిజినెస్‌గా పేరు పొందిన సినీ తారల విదేశీ ప్రదర్శనలూ ఫ్లాప్ అవుతున్నాయనడానికి మాంచెస్టర్‌లో జరగాల్సిన ప్రదర్శన రద్దు కావడమే నిదర్శనం. మొన్న అమీర్‌ఖాన్– ఐశ్వర్యారాయ్, ట్వింకిల్ ఖన్నా, అక్షయ్ ఖన్నా, రాణీ ముఖర్జీ – వీళ్లంతా అమెరికా, యు.కె.ల్లో ప్రదర్శనలిద్దామని వెళ్లారు. కానీ మాంచెస్టర్‌లో టిక్కెట్లు అమ్ముడు పోలేదని కార్యక్రమం రద్దు అయింది. దీంతో ఇక ముందు ముందు ప్రదర్శనలు ఇవ్వాలా? వొద్దా? అని కొందరు తల పట్టుకు కూర్చున్నారుట.**

కావచ్చు ఆఫ్‌కోర్స్!

పైపెచ్చు పైఅఫీషియల్‌గా ఉండీ ఫోజేయక నన్ను ఆత్మీయుడిగా ఎంచుకొంటున్నా అతని అభిమానానికి ఆర్ద్రత చెంది ఏ సంకోచం లేక ఉన్నదున్నట్టు చెప్పుకొచ్చాను.

'సే సారీ! మా ఆవిడ ఫక్తు వ్యతిరేకి మీ ఆవిడకు. సెక్స్ సాహిత్యాలు, సినిమాల్లో చిందులు, ఇరుగు పొరుగు రస రామాయణాలంటే తనకున్న ఆసక్తిలో వెయ్యోవంతు నాతో సహకరిస్తే సంతోషపడేవాణ్ణి! ప్రతిసారీ ముడుచుకోవడమే. చీకటైతేనే షరతొకటి. ఆ జడ పదార్థంతో నేను కాబట్టి వేగుతున్నాను ...' ఎవరో విఐపి వచ్చారంటూ ఇంటర్‌కాంలో పి.ఏ తెలియపరచడంతో మా సంభాషణకు అంతరాయం కలిగింది.

OOO

ఆఫీసర్ హాపీబర్త్‌డే పార్టీకి స్టాఫ్‌నంతా సకుటుంబ సపరివారంగా రావాల్సిందిగా ఇంటికి ఆహ్వానించాడు. హాజరైన మా స్టాఫ్ వారి వారి శక్త్యానుసారం ప్రెజంటేషన్స్ ఇస్తూంటే ప్రసన్న వదనంతో కరచాలనాలు చేస్తూండిపోయాడు.

అతనికి వయస్సు నలభై ఐదుకు కాస్త అటు ఇటుగా ఉంటుంది. మొదట గుమాస్తాగా చేరి శీఘ్రంగా ప్రమోషన్స్ సాధించి ఈ స్థాయికొచ్చాడు. అతని మేధస్సుతోపాటు అదృష్టం కలిసొచ్చింది.

స్టాఫంతా భార్యాపిల్లలతో నవ్వుతూ, కేరుతూ విందులో పాల్గొంటూండగా ఆఫీసర్ మిసెస్‌తో కుసుమ ఓ మూల సీట్లో సరదాగా మాట్లాడుకొంటుండడం నా దృష్టిలో పడింది.

'మీ ఆఫీసర్ భార్య నన్నెంతగా మెచ్చుకుందో! అది ఈర్ష్యో, అభినందనో నాకైతే అర్థం కాలేదు ...' ఇంటికొచ్చి రిలాక్స్‌డ్‌గా సోఫాలో కూలబడ్డాక కుసుమ చెప్తోంటే - నవ్వుతూ చూశాను 'సంగతేమిటీ?' అన్నట్టు.

'మన పడకింటి వ్యవహారం బహుశా ఆవిడ భర్తకు మీరే చెప్పుంటారు. ఔనా? నన్ను చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందని భర్త రోజూ సాధిస్తున్నాడట? ఆడదంటే నాలా ఉండాలనీ, ఏ మగాడైనా బయట కులాసాగా మసలేందుకు ఇంట్లో భార్య పడక సుఖంలో సహకరిస్తేనే అనీ ... ఇంకా ఎన్నెన్నో చెప్పింది! నీకు సిగ్గనిపించదా మీ వారి ముందు పచ్చిగా ఉంటానికీ ... అసలు నీ చొరవలో కిటుకేమిటని అడుగుతూ, చెబితే తనూ ఫాలో అయి భర్త సాధింపుల నుండి బయట పడతానని ఎంత బతిమాలుకుందో ... ఒకే జాతి పక్షులం కదా! మీ మగాళ్ళెంత ఫ్రీగా మాట్లాడుకుంటారో మా ఆడవాళ్ళమూ అంతే! నాకు తెలిసిందంతా చెప్తూంటే నోరు తెరుచుకు వింటూ ఉండిపోయింది..!'

'పోన్లే! మొత్తం మీద నీ పాఠంతోనైనా తను భర్తకు అనుగుణంగా ఇక మీదయినా మసలుకొంటే అదే పది వేలు! ఆ మానవుడి ఆక్రోశం వినలేకపోయాను ...' తను చేసిన మంచి పనిని అభినందిస్తున్నట్టు బుగ్గపై ముద్దాడాను.

'ష్! ఇది ఆరుబయలు ...' నన్ను దూరంగా నెట్టేస్తూ తనదైన బాణీలో కొంటెగా కోప్పడింది.

మర్నాడు ఆఫీసుకు వెళ్ళగానే మా ఆఫీసర్ ఛాంబర్లోకి నన్ను పిలిపించాడు. 'థాంక్ యు వెరీమచ్ హరనాథ్ గారూ! మీ మిసెస్ పుణ్యమాని మా ఆవిడ ఇన్నాళ్ళకు కళ్ళు తెరుచుకుంది. నాకు కావాల్సిన పంథాలో ఓహ్హా! రాత్రంతా ... ఎంత ఎంజాయ్‌మెంటో! ప్లీజ్ కన్వే మై హార్టీ థాంక్స్ టు యువర్ బెటర్ హాఫ్! ఈవేళ మీ ఆలుమగలు రాత్రి డిన్నర్‌కి మా ఇంటికి తప్పకుండా రావాలి ...'

పోయిన సారి ఇదే టాపిక్‌తో మేం ఇద్దరం కలుసుకున్నప్పటికీ, ఇప్పటికీ ఎంత తేడా!

కాలం చిత్రమైంది -

ఏడ్చే వాళ్ళను నవ్వించడమంటే ఇదేగా!

పరిస్థితుల అనుకూలత నానుండి వచ్చిందన్న ఆనందంతో ఉన్న అతని ఆహ్వానాన్ని కాదనలేకపోయాను.

'బాగా చెప్పమ్మా, మీ వదిన గారికి! ఇకనైనా మీ అన్నయ్యకు వీలుగా నడుచుకోమనీ, ఏనాడూ మీ అన్నయ్యను బాధించవద్దనీ ...' అంతా కలిసి డిన్నర్ తీసుకుంటున్నప్పుడు కుసుమను చెల్లెలి వరుసతో మా ఆఫీసర్ చనువుగా మాట్లాడుతూంటే -

'ఛాల్లెండి, మీరు మరీనూ! ఇన్నాళ్ళూ అజ్ఞానంలో ఉన్నాను. నిజమే! ఒప్పుకొంటున్నాను. ఇప్పుడు వదిన గారి చలువతో మేలుకున్నాను. చేసిన తప్పే మళ్ళీ చేసేంత మూఢురాలినేం కాదులే ...!' అతని భార్య ఉడుక్కుంది.

మొత్తం మీద ఆ జంటను చూడ ముచ్చటేసింది మా ఛలోక్తులతో కాలం ఎలా గడిచిందీ తెలియలేదు.

ఇంటికొచ్చాక పడక మీద 'నీలాంటి టు ఇన్ వన్ భార్యను కలిగిన నేనెంత అదృష్టవంతుణ్ణో!' అన్నాను కుసుమను గాఢంగా అల్లుకొంటూ.

'నాలో టు ఇన్ వన్ ప్రత్యేకత ఏం గమనించారు?' బుంగమూతి పెట్టి నా ముక్కు పట్టి ఊపింది.

'బయటేమో సిసలైన సంసార స్త్రీ లక్షణాలు, ఈ పడకింట్లో మగాడు ఆశించే పచ్చి విన్యాసాలు ... ఎందరు భర్తలు వారి భార్యల్లో పొందగలుగుతున్నారంటావ్?'

'నాకు జతగా మీ ఆఫీసర్ భార్యా చేరిందిగా! అబ్బ ... అటు ఆ జంట, ఇటు మీరు నన్ను మునగ చెట్టు ఎక్కించేస్తున్నారు. పడిపోగలను ...' నవ్వేసింది.

'అంత తేలిగ్గా నిన్ను పడిపోనిస్తానా? పట్టుకోను నేనున్నాగా ...'

'ఆ... ఆ...! ఎందుకు పట్టుకోరూ. ఏయ్ ... ఏమిటాపని ...' నా చిలిపి చేష్టతో మెలికలు తిరిగింది.

ఎక్కడైనా వెక్కసం ఉంటే ఉండొచ్చు కానీ ఆలుమగలకు 'అది' వి(క)న ఇం(సొం)పైన కోకిల పాటలాంటిది పడకింట్లో వెక్కసమే అనిపించదు. ష్యూర్! ఈ పచ్చని నిత్య వసంతంలాంటి ఆలుమగల అనురాగమే ప్రకృతికెంతో శోభ! అదేగా అచ్చమైన మనుగడకు సార్థకత!!